క్లుప్తంగా

ఘనంగా సుదర్శన హోమం



హోమం నిర్వహిస్తున్న పండితులు

యైటింక్లయిన్‌కాలనీ: ఆర్జీ–2 ఏరియా యైటింక్ల యిన్‌కాలనీ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళ వారం ఆలయ ఆవరణలోని యాగశాలలో సుదర్శన హోమం ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు వేదపండితులు జగ న్నాథాచార్యుల ఆధ్వర్యంలో హోమం నిర్వ హించారు. అనంతరం ఆలయ అర్చకులు భానుప్రసాదచార్యులు భక్తులకు తీర్థ ప్రసా దాలు అందజేశారు. ఆర్జీ–2 సింగరేణి అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

రామగిరి: ఎన్నికలకు ముందు ఇసుక లారీలను బంద్ చేస్తామని ఇచ్చిన మాటను మంత్రి శ్రీధ ర్‌బాబు నిలబెట్టుకోవాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు శంకేశీ రవీందర్ కోరారు. మండలం లోని సెంటినరికాలనీలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికలకు ముందు అమ లు సాధ్యంకాని ఆరు గ్యారంటీల మాదిరిగానే మంథని ప్రజలను మభ్యపెట్టి రెండు రోజుల్లో ఇసుక లారీలను బంద్ చేస్తామని చెప్పిన హామీ ఏమైందని ఆయన ప్రశ్నించారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్య నారాయణగౌడ్, రైతుబంధు అధ్యక్షుడు కుమా ర్‌యాదవ్, పట్టణ అధ్యక్షుడు కాపురబోయిన భాస్కర్, మాజీ ఎంపీటీసీ దర్ముల రాజసం పత్, నాయకులు కన్నూరి శ్రీశైలం, దామెర శ్రీనివాస్, మాచిడి సమ్మయ్య పాల్గొన్నారు.

ఇసుక లారీలను నియంత్రించాలి

కమాన్‌పూర్: మంథని–పెద్దపల్లి ప్రధాన రహ దారిపై ఇసుక లారీల ప్రమాదాల్లో అనేక మృతి చెందుతున్నారని, బాధిత కుటుంబాలకు ప్రభుత్వం రూ.కోటి ఎక్స్‌గ్రేషియా చెల్లిం చాలని బీఆర్‌ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. అధికారం లోకి వస్తే ఇసుక లారీలను నిలిపివేస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇసుక లారీలను ఎందుకు బంద్ చేయడం లేదని ప్రశ్నించారు. తాటికొం డ శంకర్, పొన్నం రాజేశ్వరి, బొమ్మగాని అనిల్, కొండ వెంకటేష్, గుర్రం లక్ష్మిమల్లు, సాయికుమార్, జాబు సతీష్, నీలం శ్రీనివాస్, తోట రాజ్‌కుమార్, సానా సురేశ్ పాల్గొన్నారు.

శ్రీవేణుగోపాలస్వామి కల్యాణం

సుల్తానాబాద్: మండల కేంద్రంలోని శ్రీవేణు గోపాలస్వామి ఆలయంలో సంతాన వేణు గోపాలస్వామి కల్యాణోత్సవం మంగళవారం రాత్రి వైభవంగా నిర్వహించారు. రుక్మిణి సత్య భామ సమేత శ్రీసంతాన వేణుగోపాలస్వామి కల్యాణోత్సవం నిర్వహించారు. పూజారి శ్రవ ణ్‌కుమార్ హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయ కమిటీ చైర్మన్ పల్ల మురళి పాల్గొన్నారు


నేడు రథోత్సవం

మండల కేంద్రంలోని సంతాన వేణుగోపాల స్వామి ఆలయం నుంచి పట్టణ పురవీధుల గుండా బుధవారం రథోత్సవం నిర్వహించను న్నట్లు పాలకమండలి సభ్యులు తెలిపారు. గుడిమిట్టపల్లి శివాలయంలో స్వామివారి తెప్పోత్సవం, రంగులు చల్లుకోవడం, సప్తవర్ణా లు, గ్రామ బలితో పాటు పలు రకాల కార్యక్ర మాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

నేషనల్ కరాటే పోటీల్లో విద్యార్థులకు గోల్డ్‌మెడల్

కాల్వశ్రీరాంపూర్: పట్టణంలో ఇటీవల నిర్వ హించిన నేషనల్ ఓపెన్ కరాటే పోటీల్లో కాల్వ శ్రీరాంపూర్ మండలం వెన్నంపల్లి జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి బం గారు పథకాలు సాధించారు. బంగారు పథ కాలు సాధించిన వారిలో వి.నిహారిక, ఎ.త న్మైత్రీ, టి.రుతిక ఉన్నారు. ఎంఈవో మహేశ్‌కు మార్, హెచ్‌ఎం రాజేశ్వర్ దయాల్, పీఈటీ దుర్గాప్రసాద్, కరాటేమాస్టర్ రమేశ్ విద్యార్థు లను అభినందించారు.

మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి



సన్మానిస్తున్న ఎస్సై రమేశ్

ఓదెల: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని పొత్కపల్లి ఎస్సై దికొండ రమేశ్ అన్నారు. పొత్కపల్లి వెలుగుజ్యోతి గ్రామైక్య సంఘం సీసీ మారెల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మంగళ వారం మహిళా సిబ్బందిని సన్మానించారు.

కాలువ నిండా పిచ్చిమొక్కలే..

- సక్రమంగా సాగునీరు అందక ఆందోళన చెందుతున్న రైతన్న
- చర్యలు తీసుకోవాలని వినతి

ఎలిగేడు: ఎస్సారెస్పీ కాలువ ఆయకట్టు రైతులకు కాలువల ద్వారా రైతులకు సాగునీరు అందిస్తున్నా మని చెప్పిన ప్రభుత్వం, అధికారులు ఆచరణలో మాత్రం పాటించడం లేదని స్థానికంగా విమర్శలు వినవస్తున్నాయి. ఎలిగేడు మండలంలోని ముప్పి రితోట–ధూళికట్ట గ్రామాల మధ్యనున్న 10ఎల్ కాలువలో పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగి చివరి ఆయకట్టుకు సాగునీరు అందడం లేదు. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ధూళికట్టలోని 3ఎల్ నుంచి 10ఎల్ కాలువ దాదాపు రెండు కిలోమీటర్లపైనే ఉంటుంది. దాని కింద దాదాపు 500ఎకరాల ఆయకట్టుకు సాగునీరందాలి. కాలువ నిండా పిచ్చిమొక్కలు పెరగడంతో సాగునీరు త్వర గా సరఫరా కాకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. వ్యవసాయ బావులు ఉన్న రైతులకు కొంత ఇబ్బంది తప్పినా.. బావులు లేని రైతులు తిప్పలు పడుతున్నారు. ధూళికట్ట–ముప్పిరితోట గ్రామాల ప్రధాన రోడ్డు వెంట 10ఎల్ కాలువ చివ రన ఆయకట్టు రైతులకు సక్రమంగా నీరందక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. సంబంధిత అధికారులు కాలువలోని పిచ్చిమొక్కలను తొలగించి, సాగునీరు చివరి ఆయకట్టు రైతులకు సాగునీరు సక్రమంగా అందే లా చూడాలని రైతులు కోరుతున్నారు.



ధూళికట్ట-ముప్పిరితోట గ్రామాల మధ్యనున్న 10ఎల్ కెనాల్‌లో పెరిగిన పిచ్చిమొక్కలు

పిచ్చిమొక్కలు తొలగించాలి



రెండు ఎకరాల్లో వరి వేశాను. 10ఎల్ కాలువ చివ రన ఉంటుంది మాపొలం. కాలువలో పిచ్చిమొ క్కలు పెరగడంతో సాగునీరందక ఇబ్బందులు పడుతున్నాం. వారబందీ నీరు కావడంతో కాలువ నీరు వచ్చే సమయంలో రాత్రింబవళ్లు కష్టపడాల్సిన పరిస్థితి నెలకొంది. సంబంధిత అధికారులు స్పందించి కాలువలో పిచ్చిమొక్కలు తొలగిస్తే సాగునీరు అందుతుంది.

– భూసారపు రమేశ్, ధూళికట్ట, రైతు

చర్యలు చేపడతాం

కాలువలో పెరిగిన పిచ్చిమొ క్కలను తొలగించేందుకు చర్య లు చేపడతాం. ఉపాధిహామీ పనుల్లో ప్రతిపాదనలు పంపి స్తాం. కాలువల్లో పెరిగిన పిచ్చిమొక్కలను తొలిగించేం దుకు కృషి చేస్తాం.

– జిలానీ, ఇరిగేషన్ ఏఈ



ఫెర్టిలైజర్‌సిటీ: పాలకుర్తి మండలం ఎల్కలపల్లిగేట్ నుంచి గోదావరిఖనికి వెళ్లే ప్రధాన రోడ్డుపై ఎల్కలపల్లిగేట్ అంబేడ్కర్ చౌరస్తా మూలమలుపు వద్ద మంగళవారం ట్రాక్టర్ అదుపుతప్పి కల్వర్టులోకి దూసుకెళ్లింది. రోడ్డు ఇరుకుగా ఉండడంతో నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతు న్నాయని గ్రామస్తులు తెలిపారు. రామగుండం కార్పొరేషన్ 14వ డివిజన్ ఎల్కలపల్లి గేట్‌లో రోడ్డు వెడల్పు విషయమై స్థానిక ప్రజాప్రతినిధులు రామగుండం నగరపాలక సంస్థ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. నగరపాలక సంస్థ అధికారులు స్పందించి రోడ్డు వెడల్పు చేసేలా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 97053 46608, 98499 71500

రామగుండంలో మట్టి మాఫియా



పోచమ్మ గుడి వద్ద స్నానం చేస్తున్న బీఆర్‌ఎస్ నేత కౌశిక్ హరి

గోదావరిఖని: రామగుండం నియోజకవర్గంలో ఇసుక, మట్టి, బూడిది మాఫియా స్థానిక ఎమ్మెల్యే ప్రోద్బలంతో రాజ్యమేలుతోందని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్, పార్టీ నాయకుడు కౌశిక్‌హరి ఆరోపించారు. ఇటుకబట్టీ వ్యాపారుల ఆరోపణల నేపథ్యంలో మంగళవారం స్థానిక ప్రధాన చౌరస్తా సమీపంలోని పోచమ్మగుడి వద్ద తలస్నానం చేసి గుడిలోకి వెళ్లి పూజ చేశారు. డబ్బు లు ఇవ్వడానికి నిరాకరించడంతోనే తమపై అసత్య ఆరోపణలు చేశారని, ఇటుకబట్టీ యాజమానులు మాట్లాడిన తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను డబ్బులు అడిగినట్లు ఆధారాలుంటే బయట పెట్టాలని డిమాండ్ చేశారు. స్థానికంగా జరిగే దం దాలపై బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ చేశారు. పోచమ్మ గుడి, రామాలయం, ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఎక్కడైనా చర్చకు సిద్ధమన్నారు. నాయకులు మురళీధర్‌రావు, అభిషేక్‌రావు, రామ్మూర్తి, మారుతి, జేవీ రాజు, రవి పాల్గొన్నారు.

హిందువులంతా ఐక్యంగా ఉండాలి



ర్యాలీగా వెళ్తున్న కర్రె సంజీవరెడ్డి

సుల్తానాబాద్: హిందువులంతా ఐక్యంగా నిలిచిన ప్పుడే రామరాజ్యం సాధ్యమవుతుందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం నుంచి మినీ కలె క్టర్ కార్యాలయం మీదుగా గట్టెపల్లి రోడ్డు సినిమా టాకీస్ వరకు బీజేపీ నాయకులు మంగళవారం ర్యాలీ నిర్వహించారు. పలు మండలాలకు చెందిన హిందూ బంధువులందరికీ బీజేపీ ఆధ్వర్యంలో చావా సినిమా ఉచితంగా చూపించినట్లు ఆయన తెలిపారు. మాజీ ఎమ్మెల్యేలు గుజ్జుల రామకృష్ణా రెడ్డి, కాసిపేట లింగయ్య, లింగారెడ్డి, మీస అర్జున్ రావు, కందుల సంధ్యారాణి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సురేశ్‌రెడ్డి, జిల్లా మాజీ అధ్యక్షుడు రాజేం దర్, కన్నం అంజయ్య, మండల అధ్యక్షులు శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు నాగరాజు, సీనియర్ నాయకులు కడారి అశోక్‌రావు, సదయ్యగౌడ్, కొమ్ము తిరుపతియాదవ్, తిరుపతి, మహేందర్, రాజేంద్రప్రసాద్, నాగేశ్వర్, కుమార్ పాల్గొన్నారు.

సీపీని కలిసిన బీజేపీ నాయకులు



సన్మానిస్తున్న కందుల సంధ్యారాణి

గోదావరిఖని: నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్‌కిషోర్ ఝాను బీజేపీ రామగుండం నియోజకవర్గ ఇన్‌చార్జి కందుల సంధ్యారాణి మంగళవారం మర్యాదపూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అం దించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు గాండ్ల ధర్మపురి, తోట కుమారస్వామి, మిట్టపల్లి సతీశ్, గుండబోయిన భూమయ్య, కోడూరి రమేశ్, సిలువేరు అంజి ఉన్నారు.

సీపీని కలిసిన ఆర్జీ–1 జీఎం

గోదావరిఖని: రామగుండం సీపీగా బాధ్యతలు స్వీకరించిన అంబర్‌కిషోర్ ఝాను ఆర్జీ–1 జీఎం లలిత్‌కుమార్ మంగళవారం కలిశారు. సీపీ కార్యా లయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి మొక్క బహూకరించారు. ఆయన వెం ట సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి ఉన్నారు.

ఇన్‌స్పైర్ మనక్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



అభినందిస్తున్న ఎంఈవో విమల

పాలకుర్తి: మండలంలోని ఘన్‌శ్యాందాస్‌నగర్ గ్రామ పంచాయతీ పరిధిలోని యూనివర్సల్ ఐఐటీ ఫౌండేషన్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కన బరిచారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ ఇండియా ఆధ్వర్యం లో నిర్వహించిన ఇన్‌స్పైర్ మనక్ పోటీల్లో పాఠ శాల 9వ తరగతి విద్యార్థి ఎండీ అల్తాఫ్, 8వ తర గతి విద్యార్థి పి.అక్షర, 7వ తరగతి విద్యార్థి సీహెచ్ శ్రీనిత్య ఎంపికయ్యారు. ఎంఈవో టి.విమల విద్యా ర్థులను ప్రశంసించి సర్టిఫికెట్స్ ప్రదానం చేశారు. పాఠశాల కరస్పాండెంట్ మహమ్మద్ ఇస్మాయిల్, హెచ్‌ఎం సయ్యద్ అఫ్జల్ విద్యార్థులను అభినందిం చారు.

ఎలిగేడులో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు

ఎలిగేడు: మండలంలోని గ్రామాల్లో 10వ తేదీ నుం చి 14వ తేదీవరకు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమా లు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మంగళ వారం మండలంలోని సుల్తాన్‌పూర్, నారాయణప ల్లి, ఎలిగేడు, సర్వాపూర్ గ్రామాల్లో జరుగుతున్న పారిశుధ్య కార్యక్రమం, మంచినీటి నిర్వహణ, సెగ్రిగేషన్ షెడ్లు నిర్వహణకు సంబంధించిన పను లను ఎంపీడీవో భాస్కర్‌రావు, ఎంపీవో ఆరిఫ్ సం దర్శించి, పరిశీలించారు. ఆయా గ్రామాల్లో పం చాయతీ కార్యదర్శులకు, సిబ్బందికి సలహాలు, సూచనలు చేశారు. ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

• భూనిర్వాసితులకు ఉద్యోగాలు కల్పించాలి

జ్యోతినగర్: జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డె పల్లి రాంచెందర్‌ను ఎన్టీపీసీ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గురుదీప్ సింగ్ మంగళవారం న్యూఢిల్లీలోని జాతీయ ఎస్సీ కమిషన్ కార్యాలయా నికి చేరుకుని ఆయనకు పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం సమావేశమయ్యారు. ఎన్టీపీసీ రామ గుండం భూనిర్వాసితులకు ఉద్యోగాలు వెంటనే కల్పించాలని ఆయన కోరారు.

• ఏప్రిల్ 15న పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సవాలు

మంథని: మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1975లో ఇంటర్ చదువుకున్న పూర్వ విద్యార్థులతో ఏప్రిల్ 15న స్వర్ణోత్సవాలు నిర్వహించనున్నట్లు విద్యార్థి యువత వ్యవస్థాపకుడు కొండేల మారుతి తెలిపారు. స్థానిక విద్యార్థి యువత కార్యాలయం లో మంగళవారం స్వర్ణోత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. సుధాకర్‌రెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, షరీఫోద్దిన్, కృష్ణ ఉన్నారు.

• ఎల్‌వోసీ పత్రం అందజేత

రామగిరి: మండలంలోని పెద్దంపేట గ్రామానికి చెందిన బుర్ర రవితేజకు రూ.85వేల విలువ గల ఎల్‌వోసీ పత్రం మంజూరైంది. రవితేజ అనారోగ్య సమస్యలతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతు న్నాడు. ఆసుపత్రి ఖర్చులకోసం మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లగా ఎల్‌వోసీ మంజూరు చేశారు. మంత్రి సహాయకులు మంగళవారం రవితేజ కుటుంబ సభ్యులకు అందజేశారు.

• కారు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

గోదావరిఖని: స్థానిక ఫైలాన్ గద్దెను కారు ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు యువకులకు గాయాల య్యాయి. నగరంలోని చౌరస్తా నుంచి రాజేశ్ థియే టర్ వైపు వెళ్తుండగా ప్రమాదవశాత్తు స్థానిక కోర్టు చౌరస్తా వద్ద ఫైలాన్ గద్దెను కారు బలంగా ఢీకొన్నం ది. ఈ ఘటనలో స్థానిక పవర్‌హౌస్ కాలనీకి చెం దిన దాసరి తేజ, ముత్యాల శ్రావణ్ గాయపడ్డారు. వీరిలో తేజ తలకు గాయాలై పరిస్థితి విషమంగా ఉన్నట్లు ఎస్సై భూమేష్ పేర్కొన్నారు.

• సోలార్ దీపాలు ఏర్పాటు

ఫెర్టిలైజర్‌సిటీ: ఎన్టీపీసీ ప్రభావిత గ్రామాల్లో సీఎస్సార్ నిధులతో పాలకుర్తి మండలం ఎల్కలప ల్లి, ఎల్కలపల్లిగేట్, రామగుండం కార్పొరేషన్ 14వ డివిజన్ లక్ష్మీపురం గ్రామాల్లో మంగళవారం సోలార్ విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు. ఎన్టీపీసీ సీఎస్సార్ నిధులతో వీధి దీపాలు ఏర్పాటు చేసేం దుకు కృషిచేసిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్‌కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

• ఎస్సీ, ఎస్టీ కేసులపై విచారణ

గోదావరిఖనిటౌన్: గోదావరిఖని మున్సిఫ్ కోర్టు కాంప్లెక్స్‌లో ఈ నెల 8న జరిగిన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులపై గోదావరిఖని సబ్ డివిజనల్ ఏసీపీ మడత రమేశ్‌గౌడ్ మంగళవారం విచారణ చేశారు. ఈ మేరకు సంఘటనా స్థలంలో ఇరు పార్టీల ఫిర్యాదుదారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకుని వీడియో రికార్డ్ చేశారు.

• సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

ముత్తారం: సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తం గా ఉండాలని మంథని సీఐ రాజు అన్నారు. మండ లంలోని కేశనపల్లిలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో మం గళవారం స్థానికులకు అవగాహన కల్పించారు.

• గోమాత విగ్రహ ప్రతిష్ఠాపన

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 39వ డివిజన్ గౌతమినగర్‌లోని శ్రీఅభయాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం గోమాత విగ్ర హాన్ని ఆలయ ప్రధాన అర్చకులు రాంపల్లి ముర ళీధర్‌శర్మ ప్రతిష్ఠాపన చేశారు.

• విద్యార్థి దశ నుంచి క్రీడల్లో రాణించాలి

సుల్తానాబాద్: విద్యార్థి దశ నుంచి క్రీడల్లో రాణిం చాలని సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్ అన్నారు. మండల కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న ఖేలో ఇండియా ఖోఖో శిక్షణ కేంద్రా న్ని మంగళవారం ఆయన సందర్శించారు. ఖేలో ఇండియా కోచ్ గెల్లు మధుకర్ యాదవ్, స్పోర్ట్స్ క్లబ్ కార్యదర్శి అమిరిశెట్టి తిరుపతి ఉన్నారు.

• ఆశావర్కర్లకు రూ.18వేల వేతనం ఇవ్వాలి

పెద్దపల్లిరూరల్: పల్లెప్రజల ఇళ్లవద్దకు వెళ్లి వైద్య సేవలందిస్తున్న ఆశావర్కర్లకు రూ.18వేల వేతనం ఇవ్వాలని ఆశావర్కర్ల యూనియన్ గౌరవాధ్యక్షు రాలు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి జ్యోతి డిమాండ్ చేశారు. జిల్లా సీఐటీయూ కార్యాలయంలో మంగళ వారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు.

• వర్గీకరణ తర్వాతే ఉద్యోగాలు భర్తీ చేయాలి

సుల్తానాబాద్: మాదిగ వర్గీకరణ అసెంబ్లీలో చట్ట సవరణ చేసిన తర్వాతే ఉద్యోగాలు భర్తీ చేయాలని మాజీ సర్పంచ్ క్యా దాసి చంద్రమౌళి కోరారు. మం డల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు.

• ఇసుక లారీ ప్రమాదాలకు మంత్రిదే బాధ్యత

రామగిరి: మంథని డివిజన్‌లో జరుగుతున్న ఇసుక లారీ రోడ్డు ప్రమాదాలకు మంత్రి శ్రీధర్‌బాబు బాధ్యత వహించాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు చల్లా నారాయణరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం రాత్రి లారీ రోడ్డు ప్రమాదంలో కల్వచర్ల గ్రామానికి చెందిన దొంతుల వాణి మృతి చెందిన విషయం తెలిసిందే. కాగా ఆమె కుటుంబాన్ని పరామర్శించి అంతిమ యాత్రలో పాల్గొన్నారు.

సింగరేణి వార్తలు

ఏరియాస్థాయి నిర్మాణాత్మక సమావేశం



సమావేశంలో పాల్గొన్న జీఎం సుధాకర్‌రావు

రామగిరి: ఆర్జీ–3, ఏపీఏ ఏరియాలో గుర్తింపు సం ఘమైన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులతో మంగళవారం జీఎం కార్యాలయం లో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం నిర్వ హించారు. ఏరియాకు సంబంధించిన పలు అంశా లపై ఆర్జీ–3 జీఎం నరేంద్ర సుధాకర్‌రావు, ఏపీఏ ఇన్‌చార్జి జీఎం బండి సత్యనారాయణతో గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ ఎం.రామచంద్రారెడ్డి చర్చించారు. మండలంలోని సెంటినరికాలనీ క్వార్టర్ వెనుక భాగంలో శుభ్రపర్చడం, జోన్–2లో నీటిపైపు లైన్ కోసం తవ్విన గుంతలు పూడ్చి నల్లా కనెక్షన్‌లు తిరిగి ఇవ్వడం, వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని క్వార్టర్ పైకప్పుకు మరమ్మతు, క్యాప్ ల్యాంప్స్ విడిభాగాలను అందుబాటులో ఉంచడం, తెలంగాణ సెంటర్‌లో బస్టాండ్‌ల నిర్మాణం, మరు గుదొడ్ల నిర్మాణం తదితర అంశాలపై చర్చించారు. ఏరియా పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత అధికారుల ద్వారా వివరాలు సేకరించి పరిష్కా రానికి కృషి చేస్తామని, కార్పొరేట్ కార్యాలయ పరిధిలో ఉన్న సమస్యలు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకవెళ్తామని జీఎంలు తెలిపారు. స్ట్రక్చర్ కమిటీ సభ్యులు, ఎస్‌వోటూ జీఎం జి.రఘుపతి, ప్రాజెక్టు అధికారులు రాజశేఖర్, వెంకటరమణ, అధికారులు బి.సుదర్శనం, మతీన్ హుస్సేన్ పాల్గొన్నారు.

చట్టప్రకారం వేతనాలు అందజేయాలి



వినతిపత్రం అందజేస్తున్న వెంకన్న

గోదావరిఖని: కాంట్రాక్టు కార్మికులకు పెనాల్టీ విధానం వెంటనే రద్దు చేయాలని, చట్టప్రకారం వేతనాలు అందజేయాలని, హైపవర్ కమిటీ వేత నాలు ఇవ్వాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి ఎ.వెంకన్న, రాష్ట్ర నాయకుడు నరేశ్ డిమాండ్ చేశారు. ఆర్జీ–1 జీఎం లలిత్‌కుమార్‌ను వారు మం గళవారం కలిసి వినతిపత్రం అందజేశారు. కాం ట్రాక్టు కార్మికులకు పెండింగ్‌లో ఉన్న సీఎంపీఎఫ్ చిట్టీలు వెంటనే అందజేయాలన్నారు. కార్మికుడు ఒకరోజు పనికి రాకపోతే అతను చేసిన వేతనం నుంచి రూ.720 రికవరీ చేయడం అన్యాయమ న్నారు. వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు.

కాగితరహిత కార్యక్రమాలపై అవగాహన

రామగిరి: సింగరేణి సంస్థలో ప్రవేశపెట్టనున్న ఈ ఆఫీస్ విధానంలో భాగంగా ఆర్జీ–3 ఏరియాలో కాగిత రహిత కార్యకాలాపాల నిర్వహణకు మంగళ వారం సెంటినరికాలనీ సీఎస్‌సీవోఏ క్లబ్‌లో కార్పొ రేట్ ఈఆర్‌పీ విభాగం సీనియర్ ప్రోగ్రామర్ శంకర్ క్లరికల్ సిబ్బందికి అవగాహన కల్పించారు. సులభ తర కార్యాలయ విధానాలు అమలు చేయడంలో భాగంగా కాగిత రహిత సేవలు భద్రతతో నిర్వహిం చడమే కాకుండా సకాలంలో సంబంధిత అధికారుల ఆమోదం పొందేలా ఈ ఆఫీస్ విధానం రూపొందించారన్నారు. అధికారులు, సిబ్బంది నిర్వహించే ఉత్తర ప్రత్యుత్తరాలు అన్నీ ఆన్‌లైన్ ద్వారా పంపించనున్నట్లు వివరించారు. పలు విష యాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సిబ్బందికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మేనేజర్ సుజీత్ పాల్గొన్నారు.

శ్రీసత్యసాయి సేవాసమితి సేవలు అభినందనీయం



పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

యైటింక్లయిన్‌కాలనీ: శ్రీసత్యసాయి సేవాసమితి సభ్యులు చేస్తున్న సేవలు అభినందనీయమని ఆర్జీ–2 జీఎం వెంకటయ్య అన్నారు. కాలనీ శ్రీసత్య సాయి బాబా మందిర ఆవరణలో ఎంఎన్‌జే కేన్సర్ ఆసుపత్రి హైదరాబాద్ వారి సౌజన్యంతో శ్రీసత్య సాయి సేవాసమితి ఆధ్వర్యంలో మంగళవారం మహిళా క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. జీఎం మాట్లాడుతూ కేన్స ర్‌ను తొలిదశలోనే గుర్తిస్తే వ్యాధిబారిన పడకుండా ఉండేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ సంద ర్భంగా సేవాసమితి సభ్యులను అభినందించారు. వైద్యులు డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్, డాక్టర్ ప్రసాద్, సింగరేణి వైద్యురాలు రామలక్ష్మి, సిబ్బంది మహిళలకు పరీక్షలు చేశారు. శ్రీసత్యసాయి సేవాస మితి మెడికల్ కోఆర్డి నేటర్ భాస్కర్‌రావు, వెంక టస్వామి, కోకన్వీనర్ నూక రమేశ్, సమితి సభ్యు లు, ఐఎన్‌టీయూసీ ఆర్జీ–2 వైస్ ప్రెసిడెంట్ శంకర్ నాయక్, వీరారెడ్డి, చక్రపాణి పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కాలేజీలోనే చేరండి

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఆధునిక వసతులు, అనుభవజ్ఞులైన అధ్యాపకులు ఉన్నారని, ఇంటర్ పూర్తి చేసుకుని డిగ్రీలో చేరే విద్యార్థులంతా ప్రభుత్వ డిగ్రీ కాలేజీలోనే చేరాలని ప్రిన్సిపాల్ లక్ష్మీనర్సయ్య కోరారు. గెజిటెడ్ అధ్యాప కుల సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన పోస్టర్‌ను మంగళవారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. పెద్దపల్లి సమీపంలోని (పెద్దకల్వల) రాజీవ్‌రోడ్డు పక్కనే ఉన్న ప్రభుత్వ డిగ్రీ కాలేజీ అనువుగా ఉంద న్నారు. కాలేజీలో అవసరమైన వసతులు కల్పిం చామని, లైబ్రరీ, లాబొరేటరీలు ఉన్నాయని పేర్కొ న్నారు. దూర ప్రాంతాలకు చెందిన విద్యార్థుల కోసం ప్రభుత్వ వసతి గృహాలు కూడా ఉన్నాయ న్నారు. విద్యార్థినులకు కాలేజీ ఆవరణలో, బాలురకు రంగంపల్లి సమీపంలో వసతిగృహాలు ఉన్నాయని తెలిపారు. అధ్యాపకులు పురుషోత్తం, మారుతి, మురళి, షుకుర్, నారాయణ ఉన్నారు.

శంభాజీ ఆశయ సాధనకు పనిచేయాలి



పూలమాల వేస్తున్న రామకృష్ణారెడ్డి

సుల్తానాబాద్: బీజేపీ కార్య కర్తలు, నాయకులు శం భాజీ ఆశయ సాధనకు పని చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుజ్జుల రామకృష్ణారెడ్డి అన్నారు. ఛత్రపతి శివాజీ కుమారుడు శంభాజీ వర్ధంతి సందర్భంగా మంగళవారం మం డల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి, ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు మీస అర్జున్ రావు, మండల మాజీ అధ్యక్షుడు కడారి అశోక్ రావు, పట్టణ మాజీ అధ్యక్షుడు ఎల్లంకి రాజన్న, తిరుపతి, మహేందర్, తిరుపతి యాదవ్ పాల్గొన్నారు.